క్లుప్తంగా

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

మందస: విజయవాడలో సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 15న జరిగే బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్‌ను మందసలో గురువారం విడుదల చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.మోహనరావు, నాయకులు పి.దేవేంద్ర, ఆర్.దిలీప్‌కుమార్, ఎం.ధర్మారావు, ఎస్.గురునాథం, ఎస్.ఫల్గుణరావు పాల్గొన్నారు.

వలంటీర్లకు నియామక పత్రాలు



నియామక పత్రాలు అందజేస్తున్న పేరాడ తిలక్, శ్రీరామమూర్తి

నందిగాం: మండలంలో నూతనంగా నియమితులైన నలుగురు వలంటీర్లకు రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి గురువారం నియామక పత్రాలు అందజేశారు. అంతకుముందు వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం అమలుపై మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, చిన్ని జోగారావు, కణితి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



టీచర్లను సత్కరిస్తున్న ఎంఈఓ అప్పారావు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని బాలకృష్ణాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై ఇతర ప్రాంత పాఠశాలలకు వెళ్లిన పూర్వ ఉపాధ్యాయులను ఎంఈఓ కురమాన అప్పారావు ఘనంగా సన్మానించారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగి చేసిన సేవలే గుర్తింపునిస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా పీఎస్ఎల్.భార్గవి, దద్ద గణపతి, మన్మధ ప్రధాన్, లక్ష్మీ, గాయత్రిలను సత్కరించారు.

వైభవంగా గణనాథుని విగ్రహ ప్రతిష్ట



విగ్రహ ప్రతిష్ఠాపనలో బాలబాలికలు

కవిటి: మండలంలోని కొత్తకొజ్జీరియా జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం గణనాథుని విగ్రహ ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. గ్రామపెద్ద ఉప్పాడ కబీర్‌దాసు పాఠశాలపై అభిమానంతో రూ.25 వేలు వెచ్చించి ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. గణేష్ అష్టోత్తర శతనామావళి ప్లకార్డులతో బాలబాలికలు సామూహిక పారాయణం చేశారు.

12న నేత్ర వైద్య శిబిరం

మందస: బాలిగాం సమీపంలోని ఆదిత్య విద్యాసంస్థల్లో ఈ నెల 12న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు గాయత్రి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కొర్ల కన్నారావు ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నజీయర్‌స్వామి వికాస తరంగిణి, గాయత్రి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో డాక్టర్ ఎల్.వి.ప్రసాద్(విశాఖపట్నం) నేత్ర వైద్య నిపుణులతో రోగులను పరీక్షించి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని, శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆధారాలు ఉంటేనే ఓటర్ల జాబితాలో మార్పులు



ఆర్డీఓకు సమస్య వివరిస్తున్న ప్రజాప్రతినిధులు

సోంపేట: సరైన ఆధారాలు చూపిస్తే ఓటర్ల జాబితాల్లో చేర్పులు, మార్పులు చేస్తామని పలాస ఆర్డీఓ భరత్ నాయక్ అన్నారు. సోంపేట తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలోని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటర్లను చైతన్యపరచడం- భాగస్వామ్యం చేయడం అనే అంశంపై అవగాహన కల్పించారు. సోంపేట, కంచిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు కోరారు. సమావేశంలో తహసీల్దార్లు ఎస్.సత్యనారాయణ, ఎస్.గురుప్రసాద్, హైమావతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కవిటి: సచివాలయం-1లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, నాయకులు



ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టిలో స్థానికులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న సమన్వయకర్త పిరియా సాయిరాజ్



టెక్కలి: సచివాలయం-1లో ప్రగతి బోర్డులను ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి, మాజీ కేంద్రమంత్రి కృపారాణి తదితరులు

అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి



కోటబొమ్మాళి: పల్లెనిద్ర చేస్తున్న వైఎస్సార్ సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి



సోంపేట: సచివాలయం -1 పరిధిలో పల్లెనిద్ర చేస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, నాయకులు

నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించామని, తమ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. గురువారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల వ్యాప్తంగా నిర్వహించారు. ప్రతి మండలం, మున్సిపాలిటీ పరిధిలోని గ్రామ, వార్డు సచివాలయం పరిధిలో కార్యక్రమం ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు పాల్గొని సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి వివరాలతో కూడిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు.

–సాక్షి నెట్‌వర్క్



నందిగాం: సచివాలయం-1 వద్ద పథకాల ప్రదర్శన బోర్డును ఆవిష్కరిస్తున్న కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్






ఇచ్ఛాపురం: ర్యాలీగా వెళ్తున్న వైఎస్సార్ సీపీ ఇచ్ఛాపురం సమన్వయకర్త పిరియా సాయిరాజ్, నాయకులు

టెక్కలి: వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి



కంచిలి: మఠం కంచిలిలో ఓ కుటుంబంతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్, పార్టీ నాయకులు



మందస: సచివాలయం-1లో లబ్ధిదారుల వివరాలను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



సంతబొమ్మాళి: సచివాలయం వద్ద పార్టీ జెండా ఎగురవేస్తున్న జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి



పలాస: కేదారిపురంలో కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



కాశీబుగ్గ: 25, 26వ వార్డు సభల్లో మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు



వజ్రపుకొత్తూరు రూరల్: వై ఏపీ నీడ్స్ జగన్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు, అధికారులు



కోటబొమ్మాళి: సచివాలయం -1లో పథకాల బోర్డు వద్ద జెడ్పీటీసీ వెంకటరమణారావు, నాయకులు

న్యాయ సేవలపై అవగాహన



ఇచ్ఛాపురం రూరల్: జడ్జీ పరీష్‌కుమార్ సమక్షంలో పుస్తకాలను బహుమతులుగా అందుకుంటున్న విద్యార్థులు

ఇచ్ఛాపురం రూరల్/ఇచ్ఛాపురం: జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా స్థానిక స్వర్ణభారతి విద్యా సంస్థల్లో గురువారం న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇచ్ఛాపురం జూనియర్ సివిల్ జడ్జీ పి.పరీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే న్యాయ సేవలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాసురెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో న్యాయవాదులు గిన్ని సీతయ్యరెడ్డి, ఎం.రాంబాబు, రంగారావు, నాగరాజుపాత్రో, డి.కృష్ణమూర్తిరెడ్డి, మురళీ బెహరా, స్వర్ణభారతి కో–ఆర్డినేటర్ చాట్ల నీలిమరెడ్డి పాల్గొన్నారు.

సోంపేట: యువత చట్టాలు, హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సోంపేట జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఎ.రాము అన్నారు. సోంపేట సంస్కారభారతి కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీరామమూర్తి, న్యాయవాది జగదీష్ పండా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టెక్కలి: రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులతో పాటు విధులు సక్రమంగా పాటించాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌హెచ్‌ఆర్.తేజ చక్రవర్తి మల్ల అన్నారు. స్థానిక బ్రిలియంట్ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వివేకానందా, న్యాయవాదులు మధుబాబు, ఆనందరావు, ఎస్‌ఐ రామకృష్ణ ప్రిన్సిపాల్ నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాస పోస్టుమెట్రిక్ హాస్టల్లో గురువారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆధ్వర్యంలో బార్ అసోషియేషన్ సభ్యులు జాతీయ న్యాయదినోత్సవం నిర్వహించారు. పోక్సో, దిశ, నిర్భయ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్.విశ్వేశ్వరరావు, పిండ వెంకటరావు, బి.కె.ఆర్ పటాన్నాయక్, కొమర దేవరాజు, జి.ప్రభాకర్, కోత రజినీ కుమార్, పైల చిట్టిబాబు, లీగల్ వలంటీర్ బొంపల్లి సునీల్ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

టెక్కలి: టెక్కలి ప్రజా రవాణా డిపో పరిధిలో శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ఎన్.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్న 9959225611 నంబరును సంప్రదించి ప్రజా రవాణా సేవలు, సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు.

పలాస డిపో పరిధిలో..

కాశీబుగ్గ: పలాస ఆర్టీసీ డిపో పరిధిలో శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ రోణంకి సీతారామనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి 12 గంటల వరకు నంబర్ 9959225610కు ఫోన్ చేసి సమస్యలు విన్నవించవచ్చని పేర్కొన్నారు.

ఉత్సాహంగా గ్రిగ్స్ పోటీలు



నందిగాం: వాలీబాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఉప విద్యాశాఖాధికారి పగడాలమ్మ



కంచిలి: నువాగడ ఆశ్రమ పాఠశాల మైదానంలో ఖోఖో పోటీ

కాశీబుగ్గ/నందిగాం/టెక్కలి రూరల్/కంచిలి: క్రీడాకారులది వసుధైక కుటుంబమని పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. గురువారం పలాస ప్రభుత్వ హైస్కూల్ మైదానంలో జోనల్ స్థాయి గ్రిగ్స్ పోటీలను ప్రారంభించారు. వాలీబాల్, ఖోఖో పోటీల్లో విద్యార్థులు తలపడ్డారు. కార్యక్రమంలో పలాస, వజ్రపుకొత్తూరు ఎంఈఓలు డి.దాశరథి, సీహెచ్ సత్యం, క్రీడా ప్రోత్సాహకులు మల్లా భద్రయ్య, బడ్రి గోపాల్, హెచ్ఎం టి.చిట్టిబాబు, పి.తవిటయ్య పాల్గొన్నారు.

నందిగాం: మండల స్థాయిలో గ్రిగ్స్ పోటీలు గురువారంతో ముగిశాయి. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో పలు పాఠశాలల జట్లు విజేతలుగా నిలిచాయి. అంతకుముందు ఈ పోటీలను ఉప విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ పర్యవేక్షించారు.

టెక్కలి రూరల్: మండలస్థాయి గ్రిగ్స్ పోటీలను ఎంఈఓలు దల్లి తులసిరావు, దాసుపురం చిన్నారావు ప్రారంభించారు. కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో 450 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి బాడాన నారాయణరావు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రోణంకి శ్రీనివాస్, టెక్కలి ఎంఎస్ఓ కేకే రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ సొంతమవుతుందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. నువాగడ గిరిజన ఆశ్రమ పాఠశాల ఆవరణలో మండల స్థాయి గ్రిగ్స్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఖోఖో, వాలీబాల్ పోటీల్లో విద్యార్థులు తలపడ్డారు. హెచ్ఎం దుర్గాప్రసాద్ పాఢి, సర్పంచ్ సబితా గొమాంగో, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, ఎంఈఓ–2 కె.చిట్టిబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు పద్మనాభరెడ్డి, ఎల్.కె.పండా, రోజారమణి, తిరుపతి, అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కాశీబుగ్గ: ఎంపికైన క్రీడాకారులతో మున్సిపల్ చైర్మన్ గిరిబాబు, నిర్వాహకులు

సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల పంపిణీ

కంచిలి: మండపల్లిలో సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమానికి మంజూరైన 8 గ్యాస్ సిలిండర్లను పలాస ఆర్డీఓ భరత్‌నాయక్ ఆశ్రమ నిర్వాహకులకు గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.హైమావతి, ఆర్ఐ అపర్ణ, ఆశ్రమ నిర్వాహకులు రమేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



సిలిండర్ల మంజూరు పత్రాలను అందజేస్తున్న ఆర్డీఓ

ఇళ్ల స్థలాల కేటాయింపుపై జర్నలిస్టుల హర్షం



ఇచ్ఛాపురంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న జర్నలిస్టులు

ఇచ్ఛాపురం/ఇచ్ఛాపురం రూరల్/కాశీబుగ్గ: అక్రిడేషన్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఇచ్ఛాపురం ,పలాస నియోజకవర్గ కేంద్రాల్లో గురువారం థ్యాంక్యూ సీఎం సార్ కార్యక్రమం నిర్వహించారు. పాత్రికేయులంతా హాజరై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులను గుర్తిస్తూ ప్రభుత్వం మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు అంగీకరించడం శుభపరిణామమన్నారు. పాత్రికేయులందరికీ న్యాయం జరిగేలా వెసులుబాటు కల్పించాలని కోరారు. ఇచ్ఛాపురం గాంధీ పార్కు, కాశీబుగ్గ వైఎస్సార్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమాల్లో రెండు నియోజకవర్గాలకు చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



కాశీబుగ్గలో సీఎం, మంత్రి చిత్రపటాల వద్ద థ్యాంక్యూ సీఎం సార్ ప్లకార్డులతో పాత్రికేయులు

అర్హులందరికీ సంక్షేమమే ధ్యేయం

సంతబొమ్మాళి: అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. గురువారం చిన్నతుంగాం సచివాలయ పరిధిలోని తాళ్లవలసలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజ్యలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, వైస్ ఎంపీపీ పి.తులసమ్మ, నక్క చింతామణి, సర్పంచ్ జానకి, వైఎస్సార్‌సీపీ నాయకులు దువ్వాడ హైందవి, సంపతిరావు రాఘవరావు, తంగి బాబురావు, మల్లేష్ తదితరులు ఉన్నారు.



పథకాల లబ్ధిని వివరిస్తున్న దువ్వాడ వాణి